
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 232 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.19.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# విజన్‌తో ముందుకెళ్తాం

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: ఎవరు కలిసొచ్చినా.. కలిసిరాకపోయినా 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నొక్కి చెప్పారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించి దానికనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సభకు వచ్చి ప్రభుత్వానికి విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. విజన్‌తో కూడిన గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్షం ధన్యవాదాలు తెలపకపోవడం బాధాకరమన్నారు. పెద్దాయన పార్టీ బాధ్యతలు అప్పగించిపోతే వాళ్లిద్దరూ(కేటీఆర్, హరీశ్‌రావు) చింపిన ఇస్తరాకు మాదిరిగా మారుస్తున్నారని విమర్శించారు. తాను క్షేత్రస్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుకుంటూ రాజకీయనేతగా ఎదిగి సీఎం అయ్యాననీ, 2029లోనూ తమదే అధికారమని స్పష్టం చేశారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం మాట్లాడారు.

ఈ సందర్భంగా తమ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు అనుసరిస్తున్న తీరుపై తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ రెండు పార్టీల వైఖరులను తప్పుబడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు. అనంతరం స్పీకర్ సభను శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తెలంగాణ ప్రజల, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేసిన ప్రసంగం చారిత్రాత్మకమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికను దృష్టిలో పెట్టుకుని గవర్నర్ ప్రసంగం తయారు చేశారన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11.5 శాతం వడ్డీకి అప్పు తెస్తే కేంద్రం చుట్టూ తిరిగి దాన్ని 7.5 శాతం తగ్గించుకున్నామనీ, పార్టీ పరంగా సైద్ధాంతికంగా విభేదాలున్నప్పటికీ ఈ విషయంలో సహకరించిన నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ ఇచ్చిన మూడు నెలల్లో పరీక్షలు ఎందుకు నిర్వహించలేదని విమర్శించారు. నోటిఫికేషన్లు వేయడం, కోర్టులకు ఎక్కేలా చేయడం, నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం ఆనాడు షరామామూలుగా జరిగిందన్నారు. అదే బంధువు, కుటుంబ సభ్యురాలు ఎంపీగా ఓడిపోతే మూడు నెలల్లో వారికి పోస్టులు ఇచ్చారని ఎద్దేవా చేశారు. తమ పాలనలో 80వేలకు పైగా ఉద్యోగాలను భర్తీచేశామని నొక్కి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రతిపక్షం కలిసి వస్తుందని భావించినా...వారి అహంకార ధోరణి ఇంకా పోలేదని విమర్శించారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు.

అధికారం పోయినా ఇంకా తామే రాజులమనే భావనతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనీ, రాచరికంలో వారసత్వానికి అవకాశం ఉందిగానీ ప్రజాస్వామ్యంలో దానికి ఆస్కారం లేదని స్పష్టం చేశారు. తెలంగాణతల్లి ఆవిష్కరణకు ప్రధాన ప్రతిపక్ష నేత వస్తారని ఆశిస్తే నిరాశే మిగిలిందన్నారు. ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా అదే అహంకార పూరిత ధోరణి వ్యవహరిస్తున్నారని తెలిపారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటిదాకా జీతం రూపంలో కోటీ ఆరు లక్షల రూపాయలు తీసుకున్న వ్యక్తి సభకు గైర్హాజరు కాకపోవడం సరిగాదనీ, విధులకు హాజరుకాకుండా ఉన్నవారిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ముందు చూపుతో స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో జవహర్‌లాల్ నెహ్రూ ప్రణాళికలతో ముందుకెళ్లడం, ఆ తర్వాత ఇందిరాగాంధీ, రాహుల్‌గాంధీ, పీవీ నర్సింహారావు, మన్మోహన్‌సింగ్ తీసుకున్న కీలక నిర్ణయాలు, సంస్కరణలు ప్రపంచం ముందు భారత్‌ను ఒక శక్తివంతమైన దేశంగా నిలబెట్టాయన్నారు. పేదలకు ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇచ్చిన, సీలింగ్, అసైన్డ్ భూములు పంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనన్నారు. వారి వ్యూహాత్మక ఎత్తుగడలతోనే నేడు ప్రపంచంలోని దిగ్గజ కంపెనీలకు మన దేశం వారు సీఈఓలుగా ఉన్నారని గుర్తుచేశారు. సిలికాన్ వ్యాలీలో మన తెలుగువాళ్లు రాణించడానికి కారణం రాహుల్‌గాంధీ, పీవీ, మన్మోహన్‌సింగ్ తీసుకున్న సంస్కరణలే కారణమని వివరించారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి శంకుస్థాపన చేస్తే చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.

ఆక్రమణలు తొలగించడం... నాలాలను రక్షించడం ఇష్టం లేదా?

తాము మూసీ సుందరీకరణ చేస్తామంటే ప్రతిపక్షం అడ్డుపడుతామని చెప్పటాన్ని సీఎం తప్పుబట్టారు. ఆక్రమణలు తొలగించడం, పరిశ్రమలు తరలించడం, చెరువులు, నాలాలను పరిరక్షించడం లాంటి మంచి చేయొద్దా? అని నిలదీశారు. కాలుష్యంతో రాజధాని ఢిల్లీ, వర్షాల ఎఫెక్ట్‌తో ఫైనాన్సియల్ రాజధాని ముంబై, ట్రాఫిక్ సమస్యతో బెంగుళూరు నగరాలు కూరుకుపోవడంతో ఐటీ, తదితర రంగాల పరిశ్రమలు తెలంగాణ వైపు చూస్తున్నాయని వివరించారు. నల్లచెరువును హైడ్రా రక్షిస్తే ప్రజలు బ్రహ్మరథం పట్టారనీ, ఉమర్‌ఉద్దౌల్లా చెరువు పునరుద్ధరిస్తే ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు. తుమ్మిడి కుంటను ప్రముఖ సినీస్టార్ అక్రమించుకుంటే ఆక్రమణలు తొలగించి చెరువును కాపాడామనీ, రియల్టర్ల కబ్జా నుంచి సున్నం చెరువును రక్షించుకున్నామని వివరించారు. బేగంపేటలో 200 ఫీట్ల ఉన్న నాలా 30 ఫీట్లకు కుచించుకుపోయిందనీ, హైదరాబాద్ నగరాన్ని కొంత మంది దురాశపరులు ఆమ్రణలకు పాల్పడితే కాడపాడుతున్నామని నొక్కి చెప్పారు.

ఇలా మంచి పనులు చేస్తుంటే అడ్డుకోవడమేంటని నిలదీశారు. హైదరాబాద్ నగరంలో నాలాలపై 28వేల అక్రమ కట్టడాలున్నాయనీ, చట్టం ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చేయాలని చెబుతున్నదని కేసీఆర్ అనలేదా? ప్రశ్నించారు. డ్రోన్లతో,



మ్యానువల్‌గా సర్వేలు చేయించి అక్రమ కట్టడాలను జేసీబీలతో కూల్చేస్తామని కేటీఆర్ చెప్పలేదా? అని నిలదీశారు. మూసీలో కంటే వీళ్ల కడుపులో ఎక్కువ విషం ఉందని విమర్శించారు. మీ పాలిత రాష్ట్రాల్లో సబర్మతీ, గంగా, యుమునా రివర్ ఫ్రంట్ల పేరుతో ప్రక్షాళన చేస్తున్నారు కదా? సబర్మతిలో వేల కుటుంబాలు నిర్వాసితులు అయ్యారు కదా? అందులో ఎంత మందికి పరిహారం ఇచ్చారు? దానిపై నిజనిర్ధారణ కమిటీ వేసి పంపుదామా? ఇక్కడ మూసీ ప్రక్షాళన చేసుకుంటుంటే వచ్చిన సమస్య ఏంటి? అని బీజేపీ సభ్యులను ప్రశ్నించారు.

హైదరాబాద్‌లో పర్యావరణాన్ని మెరుగుపర్చేందుకు డీజీల్‌తో నడిచే 2800 ఆర్టీసీ బస్సుల స్థానంలో ఈ ఏడాది డిసెంబర్ నాటికి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురాబోతున్నామని తెలిపారు. నగరంలోకి డీజిల్, పెట్రోల్ ఆటోలకు ఈవీ ఇంజన్లను పిట్ చేయిస్తామన్నారు. ఈవీ వాహనాలను కొంటున్నవాళ్లపై పన్ను వేయట్లేదని స్పష్టం చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లు, మూడు కమిషనరేట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. డబ్బుల కోసం వాళ్లు మెట్రోను ఆపితే తాము ట్రాఫిక్ నియంత్రణకు మెట్రోను విస్తరిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పాలకులు ఔటర్ రింగ్‌రోడ్డును పల్లీబఠానీలకు అమ్ముకున్నారని విమర్శించారు. పబ్లిక సెక్టార్‌ను తెగనమ్ముతున్న ఈ రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం మెట్రోను స్వాధీనం చేసుకున్నదని గుర్తుచేశారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ రింగ్ రైలు కూడా రాబోతున్నదని తెలిపారు. కేంద్రం బుల్లెట్ ట్రైన్ హబ్ ను తెలంగాణకు ఇచ్చిందన్నారు.

ఆర్గానిక్ సాగును ప్రోత్సహిస్తాం

ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని సీఎం చెప్పారు. వరి వేసుకుంటే ఉరి వేసుకుంటరు అన్నోళ్లు రూ.4200 క్వింటా ఎలా అమ్ముకుంటున్నారు? బ్లాక్‌మనీని వైట్‌మనీగా చేసుకుంటున్నారా? అని ప్రశ్నించారు. క్యాప్సికం పంట సాగు చేస్తే ఎకరానికి కోటి సంపాదించొచ్చు అంటున్నారు కదా...ఆ విద్య తెలంగాణ రైతులకు ఎందుకు నేర్పించడం లేదు? రైతులు కోటీశ్వర్లు కావడం ఇష్టం లేదా? అని అడిగారు. రాష్ట్రంలో కోటీ ఆరు లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నామనీ, సన్నబియ్యంతో సభలోని ప్రజాప్రతినిధులకు ఒక రోజు భోజనం పెట్టించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఆర్గానిక్ ఫుడ్‌కు ప్రపంచస్థాయిలో డిమాండ్ ఉందనీ, రైతును రాజుగా చేసే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు రాష్ట్రంలోని వంద నియోజకవర్గాల్లో రూ.2400 కోట్లతో ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏఐ సునామీని తట్టుకునేలా యువతను తయారు చేస్తున్నామనీ, అందులో చదువుకునే విద్యార్థులకు రూ.2 వేల స్కాలర్‌షిప్పు ఇస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో బ్లూకాలర్ జాబ్‌లు క్రియేట్ చేస్తామని చెప్పారు.

విశ్వాసఘాతకులుగా మారకండి...

తెలంగాణ కాంగ్రెస్ దయతో, సోనియాగాంధీ ఆశీర్వచనంతో వచ్చిందని కేసీఆర్‌నే చెప్పారని సీఎం రేవంత్‌రెడ్డి సభలో గుర్తుచేశారు. కేసీఆర్ మాట్లాడిన మాటలను కూడా వ్యతిరేకిస్తారా? విశ్వాసఘాతకులుగా మారకండి అంటూ కేటీఆర్, హరీశ్‌రావులకు చురకలు అంటించారు. మీరు కాదన్నా తెలంగాణ సమాజం సోనియాగాంధీని ఎల్లకాలం గుర్తుపెట్టుకుంటుందని చెప్పారు. నమ్మి పార్టీని అప్పగించి పోతే కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు, ఆయనకు వ్యతిరేకంగా బావబామ్మర్దులు పనిచేస్తున్నారని విమర్శించారు. నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేసేందుకు పదేండ్లు పడుతుందా? పదేండ్లు మీరే అధికారంలో ఉన్నారు కదా ఎందుకు భర్తీ చేయలేదు? అని ప్రశ్నించారు.


వడ్డీరేటు 11.5 శాతం నుంచి 7.5 శాతానికి తగ్గించాం...

ఎఫ్ఆర్ఎంబీ కింద 1.72 లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11.5 శాతానికి భారీ స్థాయిలో అప్పులు చేసిందని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయల అప్పును తక్కువ వడ్డీకి రీకన్‌స్ట్రక్షన్ చేయాలని ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ చుట్టూ తిరిగామన్నారు. తమ బాధ చూడలేక నిర్మలాసీతారామన్ వడ్డీ రేటును 7.5 శాతానికి తగ్గించారనీ, ఈ విషయంలో ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. దీని ద్వారా ఏటా నాలుగువేల కోట్ల రూపాయలు ఆదా అవుతున్నాయనీ, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల్లో ఇప్పటిదాకా రూ.3.50 లక్షల కోట్లు చెల్లించామని వివరించారు. తమ ప్రభుత్వం మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు కృషి చేస్తోందని చెప్పారు. మహిళల పట్ల బీఆర్ఎస్ నేతలకు ఏమాత్రం గౌరవం లేదనీ, సొంతింటి ఆడబిడ్డను ఇబ్బంది పెట్టినవారు సమాజంలోని మహిళల గురించి ఏం ఆలోచిస్తారు? సొంత ఆడబిడ్డను పార్టీ నేతలతో తిట్టిస్తారా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన నైట్ బజార్‌ను కార్పొరేట్లకు అమ్ముకున్నారని ఆరోపించారు.

క్యూర్.. ప్యూర్.. రేర్...

ప్రపంచంలో ఏఐ సునామీ రాబోతున్నదనీ, దాని ప్రభావంతో నిరుద్యోగ సమస్య రాబోతున్నదనే చర్చ నడుస్తున్నదని సీఎం అన్నారు. దాన్ని తట్టుకుని బలమైన శక్తిగా ఎదగాలనే ఆలోచనతోనే విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టామని చెప్పారు. భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోకపోతే చరిత్ర క్షమించబోదని హెచ్చరించారు. విజన్ 2047ను రెండు భాగాలుగా విభజించుకుని ముందుకు సాగుతున్నామనీ, ఇలాంటి తరుణంలోనూ సహకరించాల్సిన ప్రతిపక్షం రాజకీయం చేయడం, స్వార్థపూరితంగా ఆలోచించడం సబబు కాదన్నారు. తెలంగాణను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్), పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ(ప్యూర్), రూరల్ అండ్ అగ్రి రీజియన్ ఎకానమీ(రేర్) మూడు భాగాలుగా విభజించి పర్యావరణ, ఐటీ, నిటిఆయోగ్, నల్సార్ యూనివర్సిటీ, మేధావులను భాగస్వామ్యం చేసుకుని ప్రణాళికలు రూపొందించుకుని ముందుకెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ యువతకు ఎలా భరోసానివ్వాలి? మహిళలను ఎలా నిలబెట్టాలి? రైతులకు ఎలా అండగా ఉండాలి? అనే స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నామని వివరించారు. క్యూర్ నుంచి రెడ్, ఆరెంజ్ పరిశ్రమలను తరలించి సర్వీస్ సెక్టార్‌గా మార్చాలనే పాలసీని తీసుకున్నామని తెలిపారు.

# యుద్ధ బీభత్సం



అమృత్ తెలంగాణ: ఇరాన్‌పై అమెరికా..ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభమై..బుధవారానికి 19వ రోజుకు చేరింది. ఇరాన్‌ను దెబ్బ తీయటానికి సర్వశక్తులు ఒడ్డుతున్నా.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ఖమేనీ బృందం శత్రుదేశాలను అణగదొక్కేందుకు ఎదురుదాడికి దిగుతోంది. యుద్ధంలో కీలకపాత్ర పోషిస్తున్న ముఖ్యనేతల్ని మట్టుబెడుతున్నా.. ఆత్మ విశ్వాసమే తమ ఆయుధంలా ఇరాన్ ప్రతీకార దాడులకు దిగుతోంది. ఇది ట్రంప్, నెతన్యాహులకు మింగుడు పడటం లేదు. రంజాన్ పండుగ తర్వాత ఇరాన్ మరింతగా ప్రతీకార దాడులకు దిగే అవకాశాలున్నాయని నిఘావర్గాలు హెచ్చరికలు చేస్తున్నాయి.

మధ్యప్రాచ్యంలో యుద్ధ బీభత్సం కొనసాగుతోంది. ఇరాన్ భద్రతా దళాల అధినేత అలీ లారిజానీ, బసిజ్ వాలంటరీ మిలిషియా ఫోర్స్ కమాండర్ జనరల్ సొలైమనీలను హతమార్చిన ఇజ్రాయిల్, అమెరికా సేనలు బుధవారం జరిపిన తాజా దాడులలో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్‌ను చంపాయి. త్వరలోనే మరిన్ని 'అనూహ్య పరిణామాలు' చోటుచేసుకుంటాయని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కట్జ్ హెచ్చరించారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఇరాన్ నేతలను, సైనికాధికారులను మట్టుపెట్టే అధికారాన్ని రక్షణ దళాలకు కట్టబెట్టామని ఆయన తెలిపారు.

గుడారంలో దాక్కున్న సొలైమనీని వైమానిక దాడిలో హతమార్చామని ఇజ్రాయిల్ సైనిక ఇంటెలిజెన్స్ అధికారి ఒకరు చెప్పారు. మరోవైపు హోర్ముజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ క్షిపణి స్థావరాలపై అమెరికా 2,200 కిలోల బంకర్ విధ్వంసక బాంబులను ప్రయోగించింది. జలసంధిలో ఉన్న నౌకలను ధ్వంసం చేసేందుకు ఇరాన్ క్రూయిజ్ క్షిపణులను మోహరించిందని, వాటిని లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. హోర్ముజ్ జలసంధిలో ప్రయాణించే చమురు ట్యాంకర్లకు రక్షణగా నౌకలను పంపాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను అనేక మిత్ర దేశాలు తోసిపుచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈ దాడి జరగడం గమనార్హం. ఇరాన్ దక్షిణ తీరంలోని బుషెర్ అణు విద్యుత్ కేంద్రం సమీపంలో కూడా దాడి జరిగింది.

అయితే ఈ ఘటనలో ఎలాంటి రేడియేషన్ వెలువడలేదని, అలాగే నష్టం కూడా జరగలేదని రష్యా, ఇరాన్ అధికారులను ఉటంకిస్తూ అసో సియేటెడ్ ప్రెస్ తెలియజేసింది. అణు విద్యుత్ ప్లాంటులో ఉన్న మెట్రోలజీ సర్వీస్ భవనం సమీపంలో ఈ దాడి జరిగింది. ఈ దాడిపై తమకు ఇరాన్ సమాచారం ఇచ్చిందని ఐరాసకు చెందిన అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) చెప్పింది. పర్షియన్ గల్ఫ్ వెంబడి టెహ్రాన్‌కు దక్షిణంగా 750 కిలోమీటర్ల దూరంలో ఈ అణు శక్తి కేంద్రం ఉంది. ఇది ఇరాన్ నడుపుతున్న ఏకైక అణు శక్తి ప్లాంట్. రష్యా సాంకేతిక నిపుణుల సాయంతో దీనిని నిర్వహిస్తున్నారు. కాగా ఇరాన్‌లోని దొరుద్ నగరంపై జరిగిన తాజా దాడిలో ఏడుగురు చనిపోగా 56 మంది గాయపడ్డారు.

# వెలుగుమట్ల భూములపై హైకోర్టు స్టేటస్ కో

ఖమ్మం. అమృత్ తెలంగాణ: ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూములపై యథాస్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని ఖమ్మం కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అసలైన లబ్దిదారులను గుర్తించాలని, నష్టపోయిన బాధితులందరికీ భూదాన్ భూముల్లో ఇండ్ల స్థలం, ఇల్లు మంజూరు చేయాలని బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు విచారించిన కోర్టు 311 మంది మాత్రమే కాదు.. అక్కడ ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇండ్లు ఇవ్వాలని ఆదేశించింది.

మిగిలిన 418 మందికి ఊరట !

వెలుగుమట్ల భూదాన్ భూముల్లో మొత్తం 729 గృహాలు ఉండేవి. ఆ ఇండ్లను హైకోర్టు, సీసీఎల్ఏ ఆదేశాల మేరకు కూల్చి వేస్తున్నట్టుగా ప్రభుత్వం ప్రకటించింది. ఫిబ్రవరి 24న పోలీసులతో కలిసి 14 రెవెన్యూ అధికారుల బృందాలు ఇండ్లను తొలగించాయి. నిర్వాసితులకు మద్దతుగా విపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాయి. ప్రజా సంఘాలు సైతం కదిలి వచ్చాయి. నిర్వాసితుల గోడు వర్ణనాతీతంగా ఉండటంతో దేశవ్యాప్తంగా ప్రభుత్వంపై విమర్శలు వచ్చాయి. దీనిపై స్పందించిన ప్రభుత్వం హుటాహుటిన సర్వేలు నిర్వహించింది. 729 మందిలో 311 మందిని అర్హులుగా గుర్తించి ఈనెల 11వ తేదీన ముగ్గురు మంత్రులు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పట్టాలు పంపిణీ చేశారు. 101 మందికి వారి స్వస్థలాల్లో గృహాలు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు మంజూరు చేశారు.కానీ నిర్వాసితులందరూ తమకు వెలుగుమట్లలోనే కూల్చిన చోటే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైకోర్టు స్టేటస్ కో ప్రకారం మిగిలిన 418 మందికి సైతం అక్కడే స్థలాలు, ఇండ్లు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ దీనిపై ప్రభుత్వం కౌంటర్



దాఖలు చేయొచ్చని న్యాయనిపుణులు అంటున్నారు. ఇండ్లు కోల్పోయిన వారిలో 576 కుటుంబాలు ఖమ్మం, 95 భద్రాద్రి, 35 మహబూబాబాద్, 20 సూర్యాపేట జిల్లాలతో పాటు ఏపీకి చెందిన మూడు కుటుంబాలున్నట్టు అప్పట్లో అధికారులు తేల్చారు.

# నార్నూర్‌లో దాల్, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా







సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ గ్రామీణ స్థాయిలో యూనిట్ల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటు ఆర్థికంగా వారు బలోపేతం అవుతారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. నార్నూర్ మండలంలోని తడిహత్నూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన సంపూర్ణ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా, స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాల్, మిల్లెట్ ఫ్లోర్ మిల్ యూనిట్లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బైఫ్ స్వచ్ఛంద సంస్థ, ఎణఖీజ, నూదీజ బ్యాంకుల సహకారంతో సుమారు 18 లక్షల రూపాయల వ్యయంతో ఈ చిన్నతరహా పరిశ్రమలను మహిళా సంఘాలు నెల కోల్పోయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఇటువంటి యూనిట్ల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ఆర్థికంగా వారు బలోపేతం అవుతారని ఆకాంక్షించారు. మహిళలు, రైతులు కలిసికట్టుగా ఇటువంటి వినూత్న యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని, మార్కెటింగ్ సౌకర్యాల కోసం డిఆర్డీఓ ద్వారా అవసరమైన మద్దతు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఈ-వెహికల్స్, సోలార్ ఇన్సెక్ట్ ట్రాపర్లు, డ్రిప్ ఇరిగేషన్ కిట్లు, కూరగాయల విత్తనాలను కలెక్టర్ పంపిణీ చేశారు. అలాగే, దాల్ ఫ్లోర్ మిల్ సభ్యులకు జిల్లా యంత్రాంగం తరపున 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీవో గంగా సింగ్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, సర్పంచ్ దిలీప్ రాథోడ్, బైఫ్ ప్రతినిధి సాయి, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు మంత్రి జూపల్లి ఉగాది శుభాకాంక్షలు



మంత్రి జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది మన వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు.

జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని ఆకాంక్షించారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## సమిష్టి బాధ్యతతోనే గంజాయి నిర్మూలన: ఎస్పీ అఖిల్ మహాజన్



సమావేశం హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సమావేశం మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని గ్రామాలను, వార్డులను గంజాయి రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని సెంట్రల్ (టీఎన్జీవోస్) గార్డెన్లో మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రత, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్, రవాణా, వైద్య, ఇతర శాఖల అధికారులు మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలన, రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు 'మూడవ కన్ను'లా పనిచేస్తాయని, ప్రతి ఒక్కరూ వీటి ఏర్పాటుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని గ్రామాలను, వార్డులను గంజాయి రహితంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గంజాయి సాగు చేసే రైతులపై కఠిన చర్యలు ఉంటాయని, ఇప్పటికే కొంతమంది రైతుల వివరాలను అగ్రికల్చర్ కమిషనర్‌కు పంపి వారి రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలను నిలిపివేసినట్లు వెల్లడించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు, అక్రమ మద్యం విక్రయాల పై తీర్మానం చేయాలని కోరారు. ప్రతి గురువారం 'ఆరోగ్య పాఠశాల'లో భాగంగా విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ డే నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. 'అరైవ్ అలైవ్' నినాదంతో రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. గంజాయి సాగు, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చడంలో భాగంగా పోలీస్ శాఖలో ప్రత్యేకంగా 'ఈగల్ ఫోర్స్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి సాగు చేస్తే 10 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత గంజాయికి అలవాటు పడితే వారి జీవితాలతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కోసం రిమ్స్, డవ్ సెంటర్లలో కౌన్సిలింగ్, డీ-అడిక్షన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, సర్పంచులు బాధితుల జాబితా ఇస్తే వారిని మార్చడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు భద్రత లో భాగంగా'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్పీ సూచించారు. మహిళా భద్రత కోసం జిల్లాలో చైల్డ్ మ్యారేజెస్ (బాల్య వివాహాలు) అరికట్టడానికి పోలీసు అక్క, షీ టీమ్స్ నిరంతరం కృషి చేస్తున్నాయని, గత మూడు నెలల్లో 25 బాల్య వివాహాలను అడ్డుకున్నామని తెలిపారు. కల్లులో అల్ప్రాజోలం వంటి రసాయనాలు కలపడం వల్ల ప్రాణాపాయం ఉంటుందని, అటువంటి వారిపై నిఘా ఉంచాలని కోరారు. అనంతరం మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలనకు కృషి చేసి ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడదాం అని కార్యక్రమానికి హాజరైన వారందరితో కలిసి కలెక్టర్, ఎస్పీ ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ ఎస్పీ పి.సీతారాం, అదనపు ఎస్పీ పి.కృష్ణ మూర్తి, సిఐ పి.ప్రకాష్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీలు బి.సురేందర్ రావు, పి.మౌనిక, ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, విజేందర్, పొగాకు నియంత్రణ అధికారి శ్రీకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్, డౌవ్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా 'ఇఫ్తార్' విందు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యతకు ఇటువంటి వేడుకలు ప్రతీకలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో తాను బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అనేక కార్యక్రమాలు చూసినా, ఇంత సక్రమంగా, క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చూడటం ఆనందంగా ఉందని అన్నారు. ఏ కార్యక్రమమైనా ఇలాంటి ఘనతతో నిర్వహిస్తేనే అది అందరికీ చిరస్మరణీయంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి గెట్-టు-గెదర్ కార్యక్రమాలు కేవలం విందు కోసం మాత్రమే కాకుండా, అధికారుల మధ్య, ప్రజల మధ్య ఉన్న దూరాలను తగ్గించడానికి వేదికలుగా ఉపయోగపడతాయని తెలిపారు. అధికారుల మధ్య సత్సంబంధాలు పెంపొందితే జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని చెప్పారు. రంజాన్ మాసం పవిత్రతను ప్రస్తావిస్తూ, ఇది ఆత్మశుద్ధి, నియమ నిష్ఠలకు ప్రతీక అని, నెల రోజుల పాటు పాటించే క్రమశిక్షణను జీవితాంతం కొనసాగించాలని సూచించారు. కుల, మత భేదాలు పక్కన పెట్టి, తోటి మనిషికి సహాయం చేయడం ప్రతి మతం చెప్పే ప్రధాన సందేశమని స్పష్టం చేశారు. జిల్లాలో బతుకమ్మ, రంజాన్, ఉగాది వంటి పండుగలను అన్ని వర్గాల ప్రజలు కలిసి జరుపుకోవడం మన సంస్కృతిలోని ఐక్యతకు నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు, జిల్లా ప్రజలకు ఉగాది ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కలెక్టరేట్ మహిళా సిబ్బందికి పంచాయతీ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చీరలను కలెక్టర్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలలతో పర్యావరణ ప్రయోజనాలు:

## చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ చిత్తడి నేలలతో (వెట్ ల్యాండ్స్) అనేక పర్యావరణ ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపుకు సంబంధించి, సంబంధిత అధికారులతో కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, బుధవారం సాయంత్రం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చిత్తడి నేలలను శాస్త్రీయంగా గుర్తించి, వాటిని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో భాగంగా అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహించాలని సూచించారు. చిత్తడి నేలల వల్ల భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, జీవవైవిధ్యం పెంపొందుతుందని, వీటిని గుర్తించి,కాపాడుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను కేవలం పర్యావరణ కోణంలోనే కాకుండా, పర్యాటక కేంద్రాలుగా కూడా తీర్చిదిద్దే అవకాశం ఉందని, తద్వారా జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, అటవీ శాఖాధికారి (డిఎఫ్ఓ) సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు నాంది- ఉగాది

## తెలుగు ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఉగాది పర్వదినం ప్రతి తెలుగు మనిషి జీవితంలో కొత్త ఆరంభాలకు సంకేతం.శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్,జిల్లా ప్రజలందరికీ,పోలీసు అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇది ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశయాలు, సానుకూల ఆలోచనలు, విజయాలకు శ్రీకారం చుట్టే పర్వదినమని పేర్కొన్నారు. ఈ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి నెలకొనాలని ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ముఖ్యంగా యువత సానుకూల దిశగా ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆకాంక్షించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ప్రస్తుత సమాజంలో మహిళలదే కీలకపాత్ర: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో మహిళల పాత్రను కొనియాడుతూ, వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడూతూ, నేటి సమాజంలో మహిళలు అబలలు కాదని, సబలులుగా అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. విద్య ద్వారా మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ప్రతి మహిళ తన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలను అధిరోహించడం గర్వకారణమని పేర్కొన్న కలెక్టర్, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభివృద్ధికి పురుషుల సహకారం కూడా అవసరమని, సమాన అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలు ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో పాటు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, విజయవంతమైన మహిళలు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున మహిళా ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని, పని ప్రదేశాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్న విద్యార్థులు, ఉద్యోగులు తమ విజయగాథలను ఈ సందర్భంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులను కలెక్టర్ ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఖజానా శాఖ అధికారి సరోజ, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్పల్లిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన సేవలు..



మెట్పల్లి అమృత్ తెలంగాణ మార్చి 28: పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల జగన్ గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మైలారపు రాంబాబు, పుల్ల జగన్ గౌడ్ మరియు పుల్ల శ్రీనివాస్ గౌడ్‌లను శాలువాతో సన్మానించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ప్రజలు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# యూట్యూబర్ హత్య కేసులో నిందితుడు భర్త అరెస్ట్..

## వివరాలు వెల్లడించిన డిఎస్పి రాములు



కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 18: కోరుట్ల పట్టణానికి చెందిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో నిందితుడైన భర్తను కోరుట్ల పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మెట్ పల్లి డిఎస్పి రాములు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల మండలం మాదాపూర్ కు చెందిన గంధం దుర్గ ప్రసాద్ రాణి దంపతుల కూతురు వైష్ణవి యూట్యూబ్ ద్వారా వీడియోలు రూపొందిస్తూ ఉండేది. ఈ క్రమంలో యూట్యూబ్ వీడియోలకు ఆకర్షితుడైన కోరుట్ల పట్టణానికి చెందిన చిత్తారి సాయిలు సాయమ్మల కుమారుడు హరిబాబు వైష్ణవి ని ప్రేమించాడు. సుమారు 10 నెలల క్రితం హరిబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహం కోసం వైష్ణవి ఇంటికి వచ్చాడు కట్నం ఇవ్వలేమని వైష్ణవి తల్లిదండ్రులు స్పష్టంగా తెలిపినా ఇద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమ వివాహానికి దారితీసింది. అయితే హరిబాబు తల్లి లక్ష్మి కట్నం లేకుండా వివాహానికి అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే కుటుంబ సభ్యుల మీద ఒత్తిడి తెచ్చేందుకు హరిబాబు విషం సేవించి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొన్నారు. చికిత్స అనంతరం కోలుకున్న అతడు మళ్లీ వివాహం కోసం ఒత్తిడి చేయగా, మొదట కుటుంబం నిరాకరించింది. ఈ క్రమంలో 29-05-2025 రోజున వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైష్ణవి హరిబాబు వివాహం జరిగింది. అనంతరం వైష్ణవి తల్లి గారి ఇంటిలోనే నివాసం ఉంటున్నారు. కొంతకాలం తర్వాత హరిబాబు రూ.5 లక్షల కట్నం కోరగా, ఆ మొత్తాన్ని ఇచ్చి మాధాపూర్ గ్రామంలో రెండు గుంటల భూమి కొనుగోలు చేసి ఇచ్చారు. అయినప్పటికీ మరో రూ.5 లక్షలు కోరుతూ వైష్ణవిని మానసిక, శారీరకంగా వేధించాడు. ఈ వ్యవహారంలో అతని తల్లి లక్ష్మి, అన్నలు ఆనంద్,అశోక్ లు కూడా హరిబాబు కు తోడుగా నిలిచారు. సుమారు మూడు నెలల క్రితం వైష్ణవి గర్భవతిగా ఉన్ననాటి నుండి వేధింపులు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో మార్చి 16 రాత్రి 11 గంటల సమయంలో వైష్ణవి, హరిబాబు గదిలో నిద్రకు వెళ్లగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. చిన్న గొడవ కావచ్చు అని భావించిన తల్లిదండ్రులు పట్టించుకోలేదు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో మళ్ళీ శబ్దాలు వినిపించాయి తలుపు తట్టినా తీయకపోవడంతో తిరిగి వెళ్ళిపోయారు. హరిబాబు ఒక్కడే 17వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో బయటకు వచ్చి మొఖం గడుగుకొని తన పల్సర్ బైక్ పై బయటకు వెళ్లిపోయాడు. వైష్ణవి బయటకు రాకపోవడంతో డోర్ తీసి చూడగా వైష్ణవి రక్తపు మడుగులో పడివుండగా, నుదిటిపై గాయాలు, మెడపై గుర్తులు కనిపించాయి. వెంటనే ఆమెను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కోరుట్లకు తరలించగా, వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు ప్రకటించారు. దీంతో పోలీసులకు పిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకుని స్థలాన్ని పరిశీలించి వైష్ణవి తండ్రి దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా. హత్య అనంతరం హరిబాబు రాయికల్--మైతాపూర్ ప్రాంతాల్లో తిరుగుతూ, కొనరావుపేట ఎక్స్ రోడ్ సమీపంలోని ఖాళీ డబుల్ బెడ్‌రూమ్ ఇంటి మెట్ల కింద కత్తి, రక్తపు మచ్చలున్న దుస్తులను దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు అదే రోజు సాయంత్రం 6:30 గంటలకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి ఒప్పంద ప్రకటన ఆధారంగా పంచుల సమక్షంలో రికవరీ పంచనామా నిర్వహించి, బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్, రక్తపు మచ్చలున్న కత్తి, నీలం రంగు జీన్స్ ప్యాంట్, నీలం రంగు టీ-షర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, మిగతా నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్‌డీపీఓ మెట్ పల్లి ఏ. రాములు, కోరుట్ల సిఐ బి సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించడం ఆపాలి

## నేరడిగొండ తహశీల్దార్‌కు బీజేపీ వినతిపత్రం



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు' సహా అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ప్రజలకు

ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం, ఫసల్ బీమా పథకాన్ని వర్తింపజేయడంలో నిర్లక్ష్యం వహించడం అన్యాయమని మండిపడ్డారు. కేవలం రైతులనే కాకుండా, మహిళలకు ఇస్తామన్న రూ. 2500 సాయం, నిరుద్యోగ భృతి, మరియు ఇతర సంక్షేమ పథకాలను గాలికొదిలేసి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించి, హామీలను నెరవేర్చకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్, సురేష్, మండల ప్రధాన కార్యదర్శి రజింత్, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గట్టు నారాయణ, పెద్ద బుగ్గరం ఉప సర్పంచ్ జలపాత్, వార్డు మెంబర్ ధన్ రాజ్, సీనియర్ నాయకులు పి.వి రమణ, బక్రే శంకర్, పరశురాం, శ్రీధర్ రెడ్డి, ధృవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ పట్టణ కేంద్రంలో ఘనంగా ప్రభుత్వ ఇఫ్తార్ విందు

## రంజాన్ మాసం అనేది శాంతి, సహనం, సోదరభావానికి ప్రతీక - తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ పట్టణ కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ హాజరయ్యారు ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయనతో కలిసి పాల్గొన్నారు నేడు నిర్వహించిన ఈ అధికారిక ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపురావు, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి,బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, స్థానిక సర్పంచ్ జలై జాకు తదితరులు కూడా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం అనేది శాంతి, సహనం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా జీవించడం ఎంతో ముఖ్యమని, ఇలాంటి ఇఫ్తార్ విందులు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌఖ్యం నెలకొనాలని ఆకాంక్షించారు

# అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## నిప్పు అడవికి ముప్పు కార్యక్రమంలోమెట్ పల్లి డీప్యూటిరెంజర్  బి అరుణ్ కుమార్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మార్చి 18 అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి డిప్యూటీరెంజర్ అరుణ్ కుమార్ అన్నారు. ఇబ్రహింపట్నం మండల లోని వేములకుర్తి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం నిప్పు అడవికి ముప్పు కార్యక్రమన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులచే మానవహారం నిర్వహించి, పాఠశాల అవరణం లో అడవుల రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనతరం అదికారులు మాట్లాడుతు ప్రతి ఒక్కరు అడవులు రక్షణ కోసం కృషి చేయాలన్నారు .అడవికి వెళ్లే పశువుల, గొర్రెల కాపరులు, అటవీ ఉత్పత్తులను సేకరించే వారివల్ల అడవికి నిప్పు పెట్టడం వల్ల క్రమేణా అటవీ విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు.దీనివల్ల ఏటా వర్షపాతం కూడా తగ్గిపోతోందన్నారు. అడవులకు నిప్పు పెట్టే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటయన్నారు.వేసవి కాలంలో అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ రెంజర్

వి సురేష్ కుమార్,సెక్షన్ అదికారి సయ్యద్ ముస్తాక్ అలి,అటవీ బిట్ అదికారులు మదుసుధన్,ఎస్ ప్రదిప్, ఎ శ్రావణ్ కుమార్, ఎం ఎ రఫియె నయిం,సత్తర్,ఎం సాయిరాం ,సిబ్బంది గణేష్,నాయకులు దోనికెన నారయణ, అరె రమేష్,ఉపాధ్యాయులు సత్యస్వామి,అనిల్ ,కోల రమేష్,విజయలక్ష్మి,విశ్వంత్,ముత్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి: సీఐటీయూ

భువనగిరి .అమృత్ తెలంగాణ: ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఆశ వర్కర్ల జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ రాష్ట్ర బడ్జెట్లో బడ్జెట్ కేటాయించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ పనిచేస్తున్న ఏళ్ల తరబడిగా పట్టణాల్లో గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ పెట్టండి నిర్ణయించకుండా చాకిరి చేయించుకుంటున్నదని అన్నారు. బడ్జెట్లో రాష్ట్ర బడ్జెట్లో ఆశ వర్కర్లకు బడ్జెట్ కేటాయించి ఫిక్స నిర్ణయించి వేతనాలు పెంచాలని నిర్వహించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆశ వర్కర్లకు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినా.. నేటికీ అమలు చేయలేదని అన్నారు. వెంటనే ఎప్పటికైనా వెంటనే బడ్జెట్ కేటాయించి నిర్ణయించాలని తగ్గించాలని ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని సౌకర్యం కల్పించాలని అధికారులను ఆపాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణఅంగన్వాడీ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర్ల వెంకటమ్మ, కసగోని లలిత, నాయకులు నాయకులు జ్యోతి, సంతోష, సుజాత, జమున, అరుణ, ధనలక్ష్మి, సైదమ్మ, లక్ష్మి లు పాల్గొన్నారు.

# ఇచ్చోడ పట్టణ కేంద్రంలో ఘనంగా ప్రభుత్వ ఇఫ్తార్ విందు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ రంజాన్ మాసం అనేది శాంతి, సహనం, సోదరభావానికి ప్రతీక – తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ పట్టణ కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ హాజరయ్యారు ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయనతో కలిసి పాల్గొన్నారు

నేడు నిర్వహించిన ఈ అధికారిక ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపురావు, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి,బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, స్థానిక సర్పంచ్ జల్లై జాకు తదితరులు కూడా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆడే



గజేందర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం అనేది శాంతి, సహనం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా జీవించడం ఎంతో ముఖ్యమని, ఇలాంటి ఇఫ్తార్ విందులు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌఖ్యం నెలకొనాలని ఆకాంక్షించారు

# మాల సంక్షేమ సంఘంలి తులమడుగు మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్లి గ్రామానికి చేయూత



అమృత్ తెలంగాణ తలమడుగు మండల్ న్యూస్ మాల సంక్షేమ సంఘంలి తులమడుగు మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్లి గ్రామానికి చేయూత ఏలుగు కవిత దయాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడమైనదిఎలుగు కవిత దయాకర్ నివాసగృహం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురి కావడం అయినది ఆ యొక్క ప్రమాదంలో దాదాపుగా రెండు లక్షల విలువగల ఆస్తి నష్టం జరిగింది ఆ యొక్క కుటుంబానికి అండగా అండగా నిలబడాలనే మంచి ఆలోచనలతో తలమడుగు మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి 5000 రూపాయల విలువగల నిత్యవసర సరుకులు మరియు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఆర్థిక విరాళాలు అందించిన ప్రతిఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న అర్క రమేష్ ప్రభుదాస్ బ్రహ్మ శ్రీనివాస్ మండల అధ్యక్షులు గూకుంటి క్రాంతికుమార్ ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్ గడుగు పోచ్చన్న నేతుల గంగన్న కాడే శ్రీనివాస్ దేవన్న బాతురి నర్సింలు నక్క గంగన్న సుధాకర్ గడుగు శ్రీనివాస్ గారు కృష్ణ మరియు గ్రామస్తు తదితరులు పాల్గొన్నారు

## మినీ గురుకులం గర్ల్స్ స్కూల్లి అనిమల్స్ డే గుత్పల గ్రామంలో బుధవారం నాడు ఇచ్చోడ గురుకులం ప్రిన్సిపాల్ కిషన్ సార్ మరియు మినీ గురుకులం ప్రిన్సిపాల్ సంధ్యారాణి మరియు టీచర్స్ అద్వర్యంలో అనిమల్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ మినీ గురుకులం గర్ల్స్ స్కూల్లి అనిమల్స్ డే గుత్పల గ్రామంలో బుధవారం నాడు ఇచ్చోడ గురుకులం ప్రిన్సిపాల్ కిషన్ సార్ మరియు మినీ గురుకులం ప్రిన్సిపాల్ సంధ్యారాణి మరియు టీచర్స్ అద్వర్యంలో అనిమల్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్కవిద్యాసంవత్సరం ముగింపులో జరుపుకునే ఒక పెద్ద వేడుక. కాబట్టి ఇది విద్యార్థుల విద్యా, క్రీడా మరియు సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించడానికి, విజేతలను సత్కరించడానికి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించే ఒక గొప్ప వేదిక పాఠశాల వార్షిక దినోత్సవ ముఖ్య అంశాలు: సాంస్కృతిక కార్యక్రమాలు: నృత్యం, సంగీతం, స్కిట్‌లు మరియు ఇతర ప్రదర్శనలతో విద్యార్థులు అలరిస్తారు ప్రతిభ గుర్తింపు:విద్యా, క్రీడా మరియు సహ-పాఠ్య కార్యకలాపాలలోరాణించిన విద్యార్థులకుబహుమతులు, అవార్డులు అందజేసారు,ప్రాముఖ్యత:ఇది విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, బృంద భావనను పెంచుతుంది మరియు పాఠశాల యొక్క




వార్షిక నివేదికను సమర్పించడానికి ఉపయోగపడుతుంది, అతిథుల హాజరు: ముఖ్య అతిథులు,యాజమాన్యం గ్రామస్తులు. గుత్పల గ్రామం సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిఓటి చట్టాన్ని రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి



ఆలేరు టౌన్: ఆలేరు మండల పరిధిలో ఉన్న సుమారు 1600ల పేద ప్రజల ఇళ్ల స్థలాలను, భూములను 22-ఎ యాక్టు-1908, పిఓటి యాక్ట్-1977 పేరుతో ప్రోహిబిటెడ్ జాబితాలో చేర్చగా, పిఓటి చట్టాన్ని రద్దు చేసి, భూములను రెగ్యులర్ చేయాలని కోరుతూ..బుధవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్లు పాకాల మౌనిక, యాట శివ, బీజన కళ్యాణి లతో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు.

# సుహానా సో క్యూట్ అనిపిస్తోందిగా!



సుహానా ఖాన్ సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు నెట్టింట మహా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్లలో కాకలు పుట్టిస్తుంది. ఎలాంటి ఫోటోలు నెట్టింట వైరల్ అవుతాయో సుహానాకి బాగా తెలుసని ఎన్నోసార్లు రుజువు చేసింది. హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వకముందే అంతకు మించిన ఫాలోయింగ్ ని సంపాదించుకుంది. కురచ దుస్తులే కాదు..సమయం వస్తే చీర కట్టి మరీ ఆకర్షించుకుంటానని మరోసారి అమ్మడు నిరూపించింది. ఇదిగో ఇక్కడ అందమైన చీరకట్టుకుని క్యామ్ కి ఇచ్చిన ఫోజులిప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. ఇందులో సుహానా క్రీమ్ కలర్ పలుచని సారీ..మ్యాచింగ్ షోల్డర్ లెస్ బ్లౌజు ధరించింది. చెవులకు గ్రీన్ కలర్ దిద్దులు.. అందమైన హెయిర్ స్టైల్ లో సుహానా మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. సారీ ధరించినా సుహానా ఇంకా 20 ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. పాల నురుగుల సౌందర్యం...సన్నని ఆ శరీర రూపం అన్ని సుహానాని మరింత అందంగా ప్రోజెక్ట్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సుహానాని ఇలా చూసి కొన్ని హృదయాలు తట్టుకోలేకపోతున్నాయి. సుహానా సో క్యూట్ అంటూ కామెంట్లు పెట్టిస్తున్నాయి. లుక్స్ గార్జియస్...బ్యూటీఫుల్..అంటూ అభిమానులు తమ మనసులో భావాల్ని బయటకు తీస్తున్నారు. ఇక బాద్ షా వారసురాలు ది అర్జీస్ తో సుహానా ఖాన్ బాలీవుడ్లో తెరంగేట్రం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇదే సినిమాతో చాలా మంది వారసులు ఎంట్రీ ఇస్తున్నారు. వాళ్లతో పాటు సుహానాని షారుక్ లాంచ్ చేస్తున్నారు. మరి అమ్మడి స్క్రీన్ ప్రజెన్స్ ఎలా ఉంటుందన్నది చూడాలి. షారుక్ వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత కూడా సుహనా ఖాన్ పైనే ఉంది. తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా రాణించాలని చూస్తున్నాడు. ఇప్పటికే ఆరకమైన ప్రయత్నాలు మొదలు పెట్టాడు.

# మరోసారి గొప్ప మనస్సును చాటుకున్న సూపర్ స్టార్..!

టాలీవుడ్ లోని టాప్ స్టార్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. నెంబర్ వన్ రేసులో మహేష్ బాబు ఎప్పుడో చేరిపోయాడు. గత కొన్నేళ్లుగా మహేష్ బాబు వరుస హిట్లతో దూసుకెళుతూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్నాడు. 'భరత్ అనే నేను'.. 'మహర్షి'.. 'సరిలేరు నీకెవ్వరు' సినిమాలతో మహేష్ బాబు హాట్రిక్ విజయాలను సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది 'సర్కారు వారి పాట'తో మరో సాలిడ్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమాలో మహేష్ బాబును దర్శకుడు పర్శురాం సరికొత్త లుక్కులో చూపించారు. రోజురోజుకీ మహేష్ బాబు అందం పెరగడమే గానీ తగ్గదు అన్నట్లుగా ఈ మూవీలో ఆయన కన్పించారు. మహేష్ కు జోడీగా 'మహానటి' కీర్తి సురేష్ నటించింది. వీరిద్దరి కాంబినేషన్లో తొలిసారి వచ్చిన సినిమానే బాక్సాఫీస్ ను షేక్ చేసింది. దీంతో అటూ కీర్తి ఫ్యాన్స్.. ఇటూ మహేష్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఈ మూవీ తర్వాత దర్శకుడు త్రివిక్రమ్ తో కలిసి 'ఎస్ఎస్ఎంబీ28' సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాను 2023 ఏప్రిల్ 28న విడుదల చేయనున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు. ఇకపోతే మహేష్ బాబు తన సంపాదనలో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మంది చిన్నారులకు మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్లు చేయించి వారందరికీ కొత్త జీవితాన్ని ప్రసాదించారు. దీంతోపాటు తాను గతంలో దత్తత తీసుకున్న బుర్రిపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించారు. తాజాగా మరోసారి మహేష్ బాబు తన గొప్ప మనస్సును చాటుకున్నారు. బుర్రిపాలెం గ్రామంలోని సర్కారు బడిలో డిజిటల్ లెర్నింగ్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహేష్ బాబు ఫౌండేషన్ సహాయం



అందించింది. ఈ విషయాన్ని బుర్రిపాలెం పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సోషల్ మీడియా ద్వారా పంచుకొని మహేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఈ న్యూస్ తెలుసుకున్న అభిమానులు తమ హీరో చేసిన పనికి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నెటిజన్లు సైతం మహేష్ బాబు నిజంగా సూపరహే అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. దీంతో ఈ ట్వీట్ కాస్త నెట్టింట్లో వైరల్ గా మారింది.

# బేబీ నెక్స్ట్ స్టెప్ ఏంటి..?

షార్ట్ ఫిలిమ్స్ తో మెప్పించిన వైష్ణవి చైతన్య ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చింది. బేబీ సినిమాతో అమ్మడు లీడ్ రోల్ ఛాన్స్ అందుకోగా అది కాస్త సూపర్ హిట్ అయ్యింది. బేబీ హిట్ పడటంతో వైష్ణవికి వరుస ఛాన్స్ లు వచ్చాయి. ఆశీష్ తో లవ్ మీ సినిమా చేసిన అమ్మడు ఆ సినిమా ఫెయిల్ అవ్వడంతో కాస్త కంగారు పడింది. ఐతే సిద్ధుతో జాక్ సినిమా ఒడ్డున పడేస్తుందని భావించగా అది కూడా తుస్సుమన్నది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కిన జాక్ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేసిన వైష్ణవి చైతన్య మరో ఫెయిల్యూర్ సినిమా తన ఖాతాలో వేసుకుంది. లవ్ మీ సినిమా



పోయినా జాక్ తనను కాపాడుతుందని భావించిన వైష్ణవి చైతన్యకు పెద్ద షాక్ తగిలినట్టు అయ్యింది. వరుసగా రెండు సినిమాలు నిరాశ పరిస్తే ఎంత పెద్ద స్టార్ హీరోయిన్ కైనా ఛాన్స్ లు రావడం కష్టం అలాంటిది వైష్ణవి చైతన్యకు ఇక మీదట అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ముఖ్యంగా అమ్మడు ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా అన్నట్టు కాకుండా పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు చేస్తే బెటర్ అని ఆడియన్స్ భావిస్తున్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



యషికా ఆనంద్ హాట్ ఇన్ ఎల్లో

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com